# తూప్రాన్‌లో 150వ గాంధీ జయంతి వేడుకలు

తూప్రాన్: తూప్రాన్ బాలికల ఉన్నత పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150వ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై స్వచ్ఛత ర్యాలీ తీశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో 150 ఆకృతిని ప్రదర్శించారు. కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, పరంధామన్, బాలకృష్ణ, తరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు కవిత, మాలతి, కళ్యాణి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



**150వ ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు**

సాక్షి
Sat, 28 September 2019
https://epaper.sakshi.com/c/44125884